# ಕರ್ನಾಟಕ ಶಾಲಾ ಪರೀಕ್ಷೆ ಮತ್ತು ಮೌಲ್ಯನಿರ್ಣಯ ಮಂಡಲಿ
**ಮಲ್ಲೇಶ್ವರಂ, ಬೆಂಗಳೂರು – 560 003**

**KARNATAKA SCHOOL EXAMINATION AND ASSESSMENT BOARD**
**Malleshwaram, Bengaluru – 560 003**

## 2024-25ರ ಎಸ್.ಎಸ್.ಎಲ್.ಸಿ. ಮಾದರಿ ಪ್ರಶ್ನೆಪತ್ರಿಕೆ
## S.S.L.C. MODEL QUESTION PAPER – 2024-25

## ವಿಷಯ : ಪ್ರಥಮ ಭಾಷೆ — ತೆಲುಗು
## Subject : First Language — TELUGU

**ವಿಷಯ ಸಂಕೇತ : 04-L** | **Subject Code : 04-L**

ಸಮಯ : 3 ಗಂಟೆ 15 ನಿಮಿಷಗಳು ] | [ Time : 3 Hours 15 Minutes

ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 100 ] | [ Max. Marks : 100

---

**విద్యార్థులకు సాధారణ సూచనలు :**

1. ఈ ప్రశ్నపత్రిక 45 ప్రశ్నలు కల్గియున్నది.
2. ప్రశ్నలకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.
3. కుడివైపు మార్జిన్‌లో ఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడిన గరిష్ఠ అంకములు/ మార్కులను సూచించును.
4. ప్రశ్నపత్రికకు జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ఠ సమయాన్ని ప్రశ్నపత్రిక పైభాగంలో సూచించడమైనది. అందులో ప్రశ్నపత్రిక చదవటానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కల్గియున్నది.

[ Turn over

**I. కింది ప్రశ్నలకు దిగువన నాలుగు జవాబులు ఇవ్వబడినవి. వాటిలో సరియైన జవాబును క్రమాక్షరముతో పాటు రాయండి : 6 × 1 = 6**

1. వస్త్రాదులు — ఇది ఈ సంధియగును

   (ఎ) సవర్ణదీర్ఘ సంధి (బి) గుణ సంధి

   (సి) వృద్ధి సంధి (డి) యణాదేశ సంధి

2. గంగాతుంగలు — ఇది ఈ సమాసమగును

   (ఎ) ద్విగు సమాసం (బి) ద్వంద్వ సమాసం

   (సి) తత్పురుష సమాసం (డి) కర్మధారయ సమాసం

3. రామాయణంలోని భాగాలను ఇలా అంటారు

   (ఎ) కాండలు (బి) పర్వములు

   (సి) సర్గలు (డి) స్కంధములు

4. లేఖ, జాబు, జవాబు — వీటికి నానార్థముల నిచ్చు పదం

   (ఎ) దక్షిణం (బి) తూర్పు

   (సి) పడమర (డి) ఉత్తరం

5. కొఱకున్, కై — ఇవి ఈ విభక్తికి చెందిన ప్రత్యయాలు

   (ఎ) చతుర్థీ విభక్తి (బి) పంచమీ విభక్తి

   (సి) షష్ఠీ విభక్తి (డి) సప్తమీ విభక్తి

6. న, జ, భ, జ, జ, జ, ర – ఇవి ఈ పద్యానికి చెందిన గణాలు

   (ఎ) ఉత్పలమాల (బి) చంపకమాల

   (సి) శార్దూలం (డి) మత్తేభం

**II. కింది వాటికి పద సంబంధాలను రాయండి :** **4 × 1 = 4**

7. విద్య : విద్దె :: గుణం : ......................... .

8. వనధి : సముద్రం :: భృత్యుడు : ......................... .

9. య, వ, ర లు : యణ్ణులు :: ఇ, టి, తి లు : ......................... .

10. నీతి × అవినీతి :: శుభం × ......................... .

**III. కింది ప్రశ్నలకు ఒక వాక్యములో జవాబులు రాయండి :** **7 × 1 = 7**

11. సర్వసద్గుణములలో శ్రేష్ఠమైనది ఏది ?

12. ఇన్‌ఫోసిస్ అధినేత ఎవరు ?

13. యువకులు ఏ లక్షణాలకు ప్రతీకలు ?

14. సామెత ఏ పదం నుండి పుట్టింది ?

15. తల్లితండ్రుల సేవకై తన జీవితాన్నే అంకితం చేసినదెవరు ?

16. రామాయణంలో ఆనెగొందిని ఏమని పిలిచేవారు ?

17. చంద్రకేదారంలో చీకటి ఏమి చేసింది ?

**IV. కింది ప్రశ్నలకు మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి : 10 × 2 = 20**

18. మితవ్యయాన్ని ఎలాంటి వ్యక్తి సాధింపగలడు ?

19. చిన్న వ్యాపారికి, వాణిజ్యవేత్తకు మధ్య తేడా ఎలాంటిది ?

20. ఏది సత్యదూరం కాదు ?

21. అరిస్టాటిల్ దేనికి ప్రఖ్యాతి చెందాడు ?

22. ‘పెద్దలమాట చద్దిమూట’ – అని ఎందుకంటారు ?

23. సూరన కవితా లక్షణాలేమిటి ?

24. ‘హంపి’ ఎలా కనబడుతోంది ?

25. చీకట్లు ధరపై ఎలా కాలుమోపాయి ?

26. కర్ణునికి ఏది ఇంద్రజాలమనిపించింది ?

27. పాండవాంగన ఎలా భాధపడాలని కర్ణుడు ఆశిస్తాడు ?

**V. కింది కవుల కాలము, బిరుదము మరియు రచనలను తెల్పండి : 2 × 3 = 6**

28. ఎఱ్ఱాప్రెగ్గడ

29. శ్రీదేవులపల్లి రామానుజరావు

**VI. కింది పద్య పాదమునకు గణవిభజన చేసి, యతిని గుర్తించి, ఏ పద్య పాదమో తెలుపుము : 1 × 3 = 3**

30. యాదవ సింహ! నా తలపునప్పుడు వారల పాటొకింతమౌ

**VII. కింది వాక్యమునందలి అలంకారమును వివరించండి : 1 × 3 = 3**

31. అయ్యనిమిషనది రత్నాకరమునకేగెడుభంగి

**VIII. కింది సామెతలలో ఒకదానిని వివరించండి : 1 × 3 = 3**

32. కడవంత గుమ్మడికాయ కత్తిపీటకులోకువ.

***లేదా***

అనువుగానిచోట అధికులమనరాదు.

**IX. కింది వానికి సందర్భములను వివరించండి : 6 × 3 = 18**

33. వనధిలోపల లంక పడిగూలగంటి.

34. మాటలాడ పని కలిగి వచ్చితిని.

35. 'మాయయ్య సుడీ' యని యప్పగించు.

36. సన్మానవేదిక సంతాపవేదికగా మారింది.

37. అప్పటి నుండి తిరోగమనం అన్న మాటకు చోటేలేదు.

38. దేశభాషలందు తెలుగులెస్స అనునానుడి ఎరుగరా ?

**X. కింది పద్యానికి సారాంశాన్ని రాయండి : 1 × 4 = 4**

39. ఓహో, కృషీవల! ఓ కష్టజీవి
జగముల గాల్చు నీ చండాతపమున
గొడుగు పట్టును నీకు గున్నమామిడులు
తలిరువీవన వీచు మలయ మారుతము.

**XI. కింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి : 1 × 4 = 4**

40. ఆపదలందు ధైర్యగుణ ........................................

..................................................................

..................................................................

................................................... సజ్జనాళికిన్.

***లేదా***

ఆకాశంబును ...................................................

..................................................................

..................................................................

................................................. భక్తచింతామణీ!

**XII. కింది ప్రశ్నలలో ఏవేని రెండు ప్రశ్నలకు ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయండి : 2 × 4 = 8**

41. ఆవు తన దూడకు చెప్పిన హితవచనాలేమిటి ?

***లేదా***

'వాత్సల్యం' పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.

42. దుర్యోధనుని దుష్ట స్వభావాన్ని గురించి తెల్పండి.

***లేదా***

'అదృష్టవంతులకాపదలు సంపదలుగనే పరిణమించునుగదా' – దీనిని వివరించండి.

**XIII. కింది గద్యాన్ని చదివి దిగువన యిచ్చిన ప్రశ్నలకు సరియైన జవాబులు రాయండి :**

**1 × 4 = 4 ( 2 × 2 = 4 )**

43. దశరథుడు రామునికి పట్టాభిషేకం చేయటానికి ప్రకటిస్తాడు. అంతకు ముందు ఎప్పుడో తనకు వాగ్దానం చేసిన రెండు వరాలను ఆ సమయంలో తనకు ఇచ్చి తీరాలని కైకేయి పట్టుబడుతుంది. ఒకటి రామున్ని పదునాల్గు సంవత్సరాలు అరణ్యవాసానికి పంపటం, రెండు తన కుమారుడైన భరతునికి పట్టాభిషేకం జరిపించటం. తండ్రిమాటను మీరని రాముడు సీతాలక్ష్మణ సమేతుడై అరణ్యవాసానికి వెళ్తాడు. రామవియోగంతో పుత్రశోకాన్ని భరించలేని దశరథుడు చనిపోతాడు. మేనమామల దగ్గర పెరుగుతున్న భరతుడు తల్లి పిలుపునందుకొని అయోధ్యకు బయలుదేరుతాడు. అక్కడ జరిగింది అతనికి తెలియదు. తన తల్లులను, తండ్రిని చూడాలని ఉవ్విళ్లూరుతుంటాడు.

***ప్రశ్నలు :***

అ) దశరథుడు కైకేయికి చేసిన వాగ్దానాలు రెండింటిని తెలుపుము ?

ఆ) దశరథ మహారాజు ఎలా మరణించాడు ?

**XIV. కింది వానిలో ఒకదానికి లేఖ రాయండి :** **1 × 5 = 5**

44. మీ పాఠశాలలో జరుపుకున్న గణతంత్ర దినోత్సవ వేడుకలను వివరిస్తూ నీ మిత్రునికి ఒక లేఖ రాయండి.

***లేదా***

మీ వీధిలో మంచినీటి సమస్యను పరిష్కరించమని కోరుతూ మున్సిపల్ శాఖాధికారిగారికి ఒక లేఖ వ్రాయుము.

**XV. కింది వానిలో ఒకదానికి 15 వాక్యాలకు మించకుండా వ్యాసమును రాయండి :** **1 × 5 = 5**

45. విద్యార్థులు – క్రమశిక్షణ

***లేదా***

గ్రంథాలయాలు